




మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) మార్చి 22 :

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో 300 కోట్లతో నిర్మించిన అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు.50 కోట్లతో రిఫైనరి ఏర్పాటుకు శంకుస్థాపన చేసి, 475 కోట్ల 72 లక్షల రూపాయల విలువైన పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి, 30 వేల మంది రైతులతో రైతులతో నిర్వహించిన రైతు మహోత్సవం బహిరంగ సభలో రాష్ట్రం లోని 70 లక్షల మంది రైతుల ఖాతాలో 3600 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను విడుదల చేసి, భారీ సభను ఉద్దేశించి అనంతరం హైదరాబాద్ కు హెలికాప్టర్ ద్వారా పయనమయ్యారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీ,జిల్లా పాలనాధికారి తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం





## కాళేశ్వరం నీటితో ‘కృత్రిమ’ ఇసుక దందా..

2 లో..

- పగలు నిఘా.. రేయి అక్రమ తయారీ-అధికారుల కళ్లుగప్పి ఇసుక శుద్ధి

-3 పువ్వులు,6 కాయలుగా వ్యాపారం



నర్సాపూర్ (ప్రజాజ్యోతి):
ప్రభుత్వ సంపదను కొల్లగొట్టడంలో అక్రమార్కులు సరికొత్త పంథా అనుసరిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన చోట పాతరేస్తూ, అధికార యంత్రాంగం కళ్లుగప్పి చాకచక్యంగా తమ తెలివితేటలను ప్రదర్శిస్తున్నారు. మండలంలోని మహ్మదాబాద్ ప్రవాహక ప్రాంతాన్ని అడ్డాగా మార్చుకున్న అక్రమార్కులకు.. ‘కాళేశ్వరం’ ప్రాజెక్టు నీరు వరంగా మారింది. గతంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టు నీరు నిండుకుండలా మారడంతో, ఆ జలాలను ఉపయోగించి కృత్రిమ ఇసుకను...



### అమ్మవారి కటాక్షంతో గ్రామం

## సుభిక్షంగా ఉండాలి

కొల్చారంలో వైభవంగా శ్రీ కాళికాదేవి రథోత్సవం

- భక్తి ప్రపత్తులతో ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన

కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 22 :
కొల్చారం గ్రామంలో వెలసిన శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయంలో ప్రతీ ఏటా జరిగే ఉగాది ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం మరియు ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా...

మిగతా 3లో...

# కాళేశ్వరం నీటితో 'కృత్రిమ' ఇసుక దందా

### - పగలు నిఘా.. రేయి అక్రమ తయారీ-అధికారుల కళ్లుగప్పి ఇసుక శుద్ధి

### -3 పువ్వులు,6 కాయలుగా వ్యాపారం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ సంపదను కొల్లగొట్టడంలో అక్రమార్కులు సరికొత్త పంథా అనుసరిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన చోట పాతరేస్తూ, అధికార యంత్రాంగం కళ్లుగప్పి చాకచక్యంగా తమ తెలివితేటలను ప్రదర్శిస్తున్నారు. మండలంలోని మహ్మదాబాద్ ప్రవాహక ప్రాంతాన్ని అడ్డాగా మార్చుకున్న అక్రమార్కులకు.. 'కాళేశ్వరం' ప్రాజెక్టు నీరు వరంగా మారింది. గతంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టు నీరు నిండుకుండలా మారడంతో, ఆ జలాలను ఉపయోగించి కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. **చీకటి సామ్రాజ్యం.. తెల్లవారితే శుద్ధి:** వీరి తెలివితేటలు ఏ స్థాయిలో ఉన్నాయంటే.. మూడో కంటికి తెలియకుండా ఈ దందాను నడిపిస్తున్నారు. తెల్లవారుజామున చీకటి ఉండగానే ఇసుక తయారీ ప్రక్రియను ముగించేస్తున్నారు. సూర్యోదయం అయ్యే సమయానికి నీటితో ఇసుకను శుద్ధి చేసి, గుట్టలుగా పోస్తున్నారు. ఎవరూ గుర్తించకముందే రోజుకు కనీసం రెండు ట్రిప్పుల చొప్పున ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం అధికారుల సంచారం ఉన్నప్పటికీ, అక్రమార్కుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. అధికారుల నిఘా లోపమో లేక పరోక్ష సహకారమో తెలియదు కానీ, అక్రమార్కులు ఏమాత్రం భయం లేకుండా ఈ 'కృత్రిమ' వ్యాపారాన్ని సాగిస్తున్నారు. స్థానికులు, పర్యావరణ ప్రేమికులు మొత్తుకుంటున్నా క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యం. **ఆట కట్టించాల్సిందే:** ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతూ, పర్యావరణానికి ముప్పు తెస్తున్న ఈ అక్రమ ఇసుక దందాను అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి ఈ చీకటి వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.



# ఐఎంఎల్ కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఎంఎస్

### - ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలి - ప్రధాన కార్యదర్శి పి. మోహన్ రెడ్డి డిమాండ్



**కొల్చారం (మెదక్ ): మార్చి 22 :**

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నఘనాపూర్‌కు చెందిన నాగం నగేష్ శనివారం నాడు కొల్చారం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల బీఎంఎస్ తెలంగాణ స్టేట్ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి పి. మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి మరియు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు చిన్నఘనాపూర్‌లో జరిగిన నగేష్ అంత్యక్రియలలో పాల్గొని నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి భద్రత, ఆధారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దశాబ్దాల కొద్దీ వారిచేత వెట్టిచాకిరీ చేయించుకుని, కనీస సామాజిక భద్రత, ఈఎస్ఐ,పీఎఫ్ వంటి సదుపాయాలు కల్పించకపోవడం అత్యంత శోచనీయం అని విమర్శించారు. మరణించిన కార్మికుడు నగేష్ కుటుంబానికి ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించి తగిన ఎక్స్ గ్రేషియా (నష్టపరిహారం) చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కారుణ్య నియామకం కింద వారి కుటుంబంలో ఒకరికి వెంటనే ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఎం ఎస్ అధ్యక్షులు వడ్ల నర్సింలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తోట నరసింహారెడ్డి ,ఐఎంఎల్ డిపో యూనియన్ కార్యవర్గ సభ్యులు, కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల మనోభావాలను కించపర్చవద్దు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:**

బ్రాహ్మణులమనోభావాలనుకించపర్చేవిధంగా వ్యవహరించవద్దని మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాయలగారి కృష్ణశర్మ అన్నారు. బుధవారం స్థానిక శివాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ బ్రాహ్మణులపై చేసిన వాఖ్యలు అర్ధరహితమన్నారు. ఈ వాఖ్యలను బ్రాహ్మణ సంఘం ఖండిస్తుందన్నారు. ఎమ్మెల్యే సామెల్ బ్రాహ్మణులకు క్షమాపన చెప్పాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అర్చకసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖరశర్మ. సభ్యులు నాగరాజశర్మ. రాజేశ్వరరావు. సంతోష్‌శర్మ. రంగన్న,సీతారామారావుదేశ్పాండే,సంగమేశ్వరశర్మ, రాము, గిరిధరశర్మ, ప్రభాకర్ రావు తదితరులున్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం 10:30 గంటలకు నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో శ్రీనివాస్ కోరారు. సమస్యలున్న వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా తనను కలిసి వినతిపత్రాలు అందజేయవచ్చన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, అర్జీలను త్వరితగతిన పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# విద్యా రంగం పట్ల పాలకుల మాటలన్నీ నీటి మూటలే తేల్చిన తెలంగాణ బడ్జెట్

### ప్రభుత్వ వైఖరి కి నిరసన గా 24న కలెక్టరెట్ ఎదుట ఆందోళన

### పెద్ద ఎత్తున టీచర్లు పాల్గొనాలని టిపిటిఎఫ్ పిలుపు



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 22:** విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఈ బడ్జెట్లో 8.2 శాతం మాత్రమే కేటాయించి ఈ రాష్ట్ర ప్రజలను మళ్లీ ఒకసారి నిరాశ పరిచిందని, ప్రభుత్వ నిరంకుశ వైఖరి ని నిరసిస్తూ ఈ నెల 24న కలెక్టరెట్ ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొంగోటి యాదగిరి, పి. వెంకట్రామి రెడ్డి లు పిలుపునిచ్చారు. ఆదివారంవారుస్థానికవిలేకర్లతోమాట్లాడారు. ఉపాధ్యాయ ు సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లుగా విద్యారంగానికి 20 శాతం గానీ, తెలంగాణ విద్యా కమిషన్ సూచించినట్లు 18 శాతం గాని, కనీసం కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టో లో ప్రకటించినట్లుగా 15 శాతం కూడా బడ్జెట్ లో ప్రకటించక పోవడం వలన ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదని అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రైమరీ తరగతుల నిర్వహణ, విద్యార్థుల కిట్, బ్రేక్ ఫాస్ట్ పథకాలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టడం జరుగుతుంద ని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇంత తక్కువ బడ్జెట్ల్ కారణంగా పథకాలు ప్రకటనలకే పరిమితం అయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ లాంటివి మాట మాటకు పేర్కొనే ముఖ్యమంత్రి ఇంత తక్కువ బడ్జెట్ లో వాటిని ఏ విధంగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగ కేటాయింపులపై పున:పరిశీలన చేసి మానవ వనరుల అభివృద్ధికి కీలక పాత్ర పోషించే విద్యారంగానికి అధిక బడ్జెట్ కనీసం 15 శాతం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 24 న జిల్లా కలెక్టరెట్ ఎదుట చేపట్టే ఆందోళన కార్యక్రమం లో ఉపాధ్యాయు లు పెద్దఎత్తున తరలిరావా లని వారు పిలునిచ్చారు.

# ఘనంగా ఆసాద్ జన్మదిన వేడుకలు

**రాయికోడ్ మార్చి 22 (ప్రజా జ్యోతి):**

మండలానికి చెందిన మైనార్టీ నాయకుడు రఫీక్ కుమారుడు ఆసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ వేడుకలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా ఆసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసాద్‌కు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర కమిటీ డైరెక్టర్ వీరేశం, కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీక్, బాలయ్య, వీరేశం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటిప్రజాపాలనలో సభకు తరలి వెళ్లిన ప్రజలు నాయకులు



**కల్హే ర్. 22.మార్చి.. ప్రజా జ్యోతి :**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కాంగ్రెస్ ప్రజా నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా ఈరోజు రైతులకు అందిస్తున్న సందర్భంగా సిద్దిపేటలోని నర్మెట్ట గ్రామానికి నలుమూలల నుంచి సభను దిగ్విజయం చేయడానికి వెళుతున్న కార్యకర్తలకి నేనున్నాను అండ్ సంఘీభావం తెలిపిన నారాయణ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి., , రైతు ఉత్సవాలకు సిద్దిపేటకు సీఎం సభకు, బయలుదేరిన కల్హే ర్ మండల కృష్ణాపూర్ రైతులు, కల్హే ర్. మార్డి. మహాదేవపల్లి. మాసనపల్లి. రాపర్తి. బీబీపేట్. ఫతేపూర్. పోచపూర్. ఖాజాపూర్. తదితర సర్పంచ్ కార్యకర్తలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో నవ యువకుడు కాంగ్రెస్ ప్రముఖ కార్యకర్త యువజన నాయకుడు మల్దొడ్డి తుకారం. కృష్ణపూర్ సర్పంచ్ శశికళ , ఉప సర్పంచ్ దస్తవ రైతులు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి దాడి పెంటయ్య ఆకుల రాములు దాడి గోవిందు చిట్యాల నారాయణ జమున భూమయ్య వెంకటరెడ్డి. మలదొడ్డి.గోపాల్, మరియు కాంగ్రెస్ నాయకులు నరమెట్ట లో జరుగుతున్న సభకు తరలి వెళ్లడం జరిగింది. సూపర్ దిగ్విజయం చేయడానికి కలిసికట్టుగా కృషి చేయాలని ప్రజల మరియు రైతుల కొరకు సేవ చేసే ప్రభుత్వమే కాంగ్రెస్.

## లోక్ ఆధాలాత్ ను సద్వినియోగం చేసుకోవాలి కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి

### ఈ నెల 28 తారీఖు కోర్టులో " లోక్ అదాలత్" ఉంది కేసులను రాజి చేసుకునే సువర్ణవకాశం

**సిర్గాపూర్మార్చ్22(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్/కంగ్టి/కల్హేర్ పరిసర ప్రజలకు కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి ఆదివారం పత్రిక ప్రకటనలో మాట్లాడు తూ... ఈ నెల 28 తారీఖున నారాయణ్ ఖేడ్ లోక్ ఆధాలత్ లో కేసులను రాజి(కాంప్రమైజ్) చేసుకునే సువర్ణ అవకాశం ఉంది కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు అవకాశం ఉంది కాబట్టి రాజి కూర్చుకోవాలని తెలిపారు. రాజీ చేసుకునే ఇరు వర్గాలు ఈ నెల 23 నుండి 28 వరకు సమీప పోలీసు స్టేషన్, కోర్టుకు హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఈ విధమైన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్ఫండ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న-చిన్న దొంగతనం కేసులు మొదలైనవి, అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం మరియు ఇతరములు), పేకాట కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని, దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులను తీసుకొని సమీప పోలీసు స్టేషన్కి గానీ, కోర్టుకి గానీ రావాల్సిందిగా సీఐ వెంకట్ రెడ్డి కోరారు.



# సాగు సంబరం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

### - ఫ్యాక్టరీని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :**
సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం నర్మెట వేదికగా ఆదివారం వ్యవసాయ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించడంతో పాటు, ఆయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేసి, రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని కళ్లారా చూసేందుకు నర్సాపూర్ మండలం నుండి రైతులు మూడు ప్రత్యేక బస్సుల్లో ఉత్సాహంగా తరలివెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన శాస్త్రవేత్తల చర్చాగోష్టి రైతులను విశేషంగా ఆకట్టుకుంది. ఆధునిక సాంకేతిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించడంపై శాస్త్రవేత్తలు రైతులకు దిశానిర్దేశం చేశారు. 150కి పైగా స్టాళ్లను రైతులు సందర్శించి, నూతన వంగడాలు,యంత్రపరికరాలగురించి తెలుసుకున్నారు. **ఆవంచలో ప్రత్యక్ష ప్రసార వీక్షణః**నేరుగా వెళ్లలేని రైతుల కోసం ఆవంచ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, టెక్నికల్ వ్యవసాయ అధికారిని శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు మోహన్, తేజశ్విని, రుతు, దుర్గాప్రసాద్ వీరితో పాటు ఆవంచ సర్పంచ్ స్రవంతి కరుణాకర్ రైతులతో కలిసి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. "ప్రభుత్వం అందిస్తున్న ఈ సాంకేతిక వెసులుబాటును రైతులు అందిపుచ్చుకోవాలని, ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు సుస్థిర ఆదాయం లభిస్తుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# అమ్మవారి కటాక్షంతో గ్రామం సుభిక్షంగా ఉండాలి

### కొల్చారంలో వైభవంగా శ్రీ కాళికాదేవి రథోత్సవం- భక్తి ప్రపత్తులతో ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన







**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 22 :**
కొల్చారం గ్రామంలో వెలసిన శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయంలో ప్రతీ ఏటా జరిగే ఉగాది ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం మరియు ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు . ఉదయం నుండి ప్రారంభమైన రథం ప్రధాన విధుల గుండా ఊరేగించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి ని దర్శించుకున్నారు. **కార్యక్రమ విశేషాలు:**ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా అమ్మవారి ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన యజ్ఞ హోమాధులు జరిగాయి. సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై అమ్మవారు కొలువుదీరి గ్రామంలో ప్రధాన వీధుల గుండా రథం ఊరేగించారు . భక్తుల 'జై కాళికా దేవి 'నామ స్మరణలతో గ్రామం లోని వీధులు మారుమ్రోగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు మరియు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు, యువతకు మరియు భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు కమ్మరి శ్రవణ్ చారి , దుర్గాప్రసాద్ చారి , దశరథం చారి,అశోక్ చారి, క్రిష్ణమూర్తి చారి, కరుణాకర్ చారి,పాండురంగ చారి, వడ్ల ప్రభాకర్ చారి, వడ్ల క్రిష్ణమూర్తి చారి, వడ్ల శ్రీనివాస్ నర్సింలు చారి మురళి చారి,వడ్ల బ్రహ్మం, వీరస్వామి చారి,ఎల్లయ్య చారి,శివకుమార్ చారి, కావేశ్వర్ ,హరీశ్, ఈశ్వర్,సాయికిరణ్, సంతోష్,నవీన్,భూమేష్ ,రఘు, గ్రామపెద్దలు యువకులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామదేవతలకు రథోత్సవం

### - సర్పంచ్ పుట్ల గళ్ళ మోహన్

**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 22 :**
మండలంలోని వరిగుంతం గ్రామంలో గ్రామ దేవతల రథోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని రంగురంగుల పూలతో రథాన్ని అలంకరించి ఆదివారం ఉదయం పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



# 3600 కోట్లు రైతు భరోసా విడుదల చేసిన సీఎం





మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) మార్చి 22 :
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో 300 కోట్లతో నిర్మించిన అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు.50 కోట్లతో రిఫైనరి ఏర్పాటుకు శంకుస్థాపన చేసి, 475 కోట్ల 72 లక్షల రూపాయల విలువైన పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి, 30 వేల మంది రైతులతో రైతులతో నిర్వహించిన రైతు మహోత్సవం బహిరంగ సభలో రాష్ట్రం లోని 70 లక్షల మంది రైతుల ఖాతాలో 3600 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను విడుదల చేసి, భారీ సభను ఉద్దేశించి అనంతరం హైదరాబాద్ కు హెలికాప్టర్ ద్వారా పయనమయ్యారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీ,జిల్లా పాలనాధికారి తదితరులు ఉన్నారు.



## వేసవిలో ఆరోగ్యం కోసం ఈ పండ్లను తినండి ఇక డీహైడ్రేషన్ వంటి సమస్యలకు చెక్ పెట్టాండి



కల్వ్ ర్.22. మార్చి. ప్రజా జ్యోతిః
వేసవిలో ఎండలు మండిపోతున్న వేసవి కాలంలో మన శరీరం అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే క్రమంలో ఎక్కువగా నీటిని కోల్పోతుంది. దీని ప్రభావంగా నీరసం, అలసట, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎదురవుతాయికేవలం నీళ్లు తాగడం మాత్రమే సరిపోదు. శరీరానికి అవసరమైన తేమను నిలబెట్టుకోవాలంటే నీటి శాతం అధికంగా ఉండే పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవడం ఎంతో అవసరం. ప్రకృతి ప్రసాదించిన ఈ కాలానుగుణ పండ్లు శరీరాన్ని చల్లబరచడమే కాకుండా విటమిన్లు, ఖనిజాలతో మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి.ఈట్ తెన్ ఫ్రూట్స్ ఫర్ హెల్త్ ఇన్ సమ్మర్ ఫ్రూట్స్ ఫర్ సమ్మర్ : వేసవిలో తినాల్సిన ఉత్తమ పండ్లువేసవి అంటేనే రుచికరమైన పండ్ల సీజన్. ఈ కాలంలో లభించే కొన్ని ప్రత్యేక పండ్లు శరీరాన్ని ఎండ ప్రభావం నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.పుచ్చకాయ: వేసవి పండ్లలో పుచ్చకాయకు ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో సుమారు 90% పైగా నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి వెంటనే శక్తిని అందిస్తుంది. అలాగే శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మాన్ని సూర్య కిరణాల నుంచి కాపాడే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి.తాటి ముంజలు: వేసవిలో మాత్రమే లభించే తాటి ముంజలు శరీరానికి సహజ చల్లదనాన్ని ఇస్తాయి. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గించడంలో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. పొటాషియంఅధికంగా ఉండటంవల్లరక్తపోటునునియంత్రించడంలోసహాయపడతాయి.వ ామిడి పండ్లు: పండ్లలో రాజుగా పేరుగాంచిన మామిడి వేసవిలో విరివిగా లభిస్తుంది. ఇందులో విటమిన్ ఏ, జ, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అయితే మితంగా తీసుకోవడం మంచిది.: శరీరాన్ని చల్లబరచే మరిన్ని ఫలాలుకర్బూజ: కర్బూజ శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ జ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. డీహైడ్రేషన్ నివారణకు ఇది మంచి ఎంపిక.నిమ్మ మరియు సిట్రస్ పండ్లు: నారింజ, బత్తాయి, నిమ్మ వంటి పండ్లలో విటమిన్ జ అధికంగా ఉంటుంది. ఇవి శరీరానికి తాజాదనాన్ని ఇస్తాయి. నిమ్మరసం వేసవిలో అలసటను తగ్గించి ఉత్సాహాన్ని పెంచుతుంది.ద్రాక్ష: ద్రాక్షలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగే శరీరంలోని విషతుల్యాలను తొలగించడంలో సహాయపడతాయి.**కొన్ని జాగ్రత్తలు మరియు సూచనలుః**వేసవిలో పండ్లు తినేటప్పుడు కొన్ని విషయాలు తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. ఎప్పుడూ తాజా పండ్లనే తీసుకోవడం ఉత్తమం. ప్యాక్ చేసిన జ్యూస్‌ల కంటే ఇంట్లోనే తయారు చేసుకున్న జ్యూస్ లేదా నేరుగా పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది. పండ్ల రసాల్లో అదనపు చక్కెర కలపకుండా ఉండాలి. ఉదయం లేదా సాయంత్రం సమయంలో పండ్లు తినడం వల్ల జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం బయట చల్లదనం కాదు శరీరాన్ని లోపలి నుంచి చల్లబరచడం ముఖ్యమైనది. రోజువారీ ఆహారంలో ఈ పండ్లను చేర్చుకుంటే ఎండ వేడిని సులభంగా ఎదుర్కొంటూ ఉల్లాసంగా ఉండవచ్చు. కావున ప్రతి ఒక్కరు వేసవి కాలంలో కాలానికి అనుకూలంగా ఉన్న రెండు పొలాలను సేవించి తమ ఆరోగ్యాన్ని ఉంచుకోగలరని మనవి చేయుచున్నారు.



## నేటి తరం విద్యార్థులు భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు జయరాజు**

**-ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య భవన్ నుండి ఐబీ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు జయరాజు మాట్లాడుతూ... ఈ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన గొప్ప వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ అని కొనియాడారు. సమసమాజం స్థాపన కోసం నిరంతం కృషి చేసిన మహోనతులు అన్నారు. ఈ దేశంలో నేటి తరం విద్యార్థులు, యువకులు అందరు కూడా డ్రగ్స్, గంజాయికి అలవాటై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. కాబట్టి విద్యార్థులు,యువకులు అందరు కూడా భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని సమాజ స్థాపనకు కోసం కృషి చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిందిదొడ్డి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్ డివైఎఫ్ఐ నాయకులు బాలరాజు, ప్రజాసంఘాల నాయకులు మాణిక్, అశోక్, మహేష్, రమేష్ గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు, రాజు, రమేష్, సంతోష్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖాహారమే మానవుల ఆహారం

**-పిరమిడ్ పీచూవల్ సొసైటి మెదక్**

**-మహాకరుణ యాత్ర**

కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 22 :
కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో ఆదివారం




జంతు సామ్రాజ్యానికి ఇక పూర్ణ స్వతంత్రం ఇద్దాం జంతు సామ్రాజ్యాన్ని స్వేచ్ఛగా బ్రతకనివ్వడమే నిజమైన మానవత ధర్మమని పి గోవర్ధన్ (పిరమిడ్ పీచువల్ సొసైటీ మెదక్) తెలిపారు. జంతు వద అన్నదే మానవాళి యొక్క పాపకర్మ జంతు మాంస బక్షణ అన్నదే సకల రోగులకు మూల కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయగౌడ్ స్వామి దాస్ విజయ అరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లుట్ల శ్రీ భర్మస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 22:శివ్వంపేట మండలం పిల్లుట్ల



గ్రామంలోని శ్రీ భర్మస్వామి దేవస్థానంలో హుండీ డబ్బుల లెక్కింపు చేశారు,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్,ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళి గౌడ్,మాజీ సర్పంచ్ పెద్దపులి రవి,వార్డు సభ్యులు గురాల కుమార్,గొల్ల బిక్షపతి,పిల్లి మధు,తలారి హనుమంతు తదితర ముఖ్య నేతల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది, అనంతరం నాయకులు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హుండీలో వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని రానున్న కాలంలో జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు,

## 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివచార్య స్వాముల వారి జన్మదిన వేడుకల్లో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు



**నారాయణఖేడ్ (ప్రజాజ్యోతి) మార్చి 22:**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో తంగేడుపల్లి గ్రామ శివారులో గల గంగాధర్ స్వామి మఠం జంగమయ్య గుట్టలో కోటిబిళవ లింగేశ్వర్ ఆలయం పిఠాధిపతి 108 శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివచార్య స్వాముల యొక్క 31 వ జన్మదిన వేడుకలు ఘనంగా పురస్కరించుకొని స్వామికి శేషా వస్త్రం పూలమాలలతో సన్మానించిన నారాయణఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్, తొర్నల్ సర్పంచ్ సంగమేష్ పటేల్, దుదగొండ ఉపసర్పంచ్ అనిల్ పటేల్, అరుణ్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గం సోషల్ మీడియా నందు ఈ సందర్భంగా స్వామి యొక్క ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

## గుండ్లపల్లి గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

**- గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 22:**
శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరో ముందడుగు పడింది.గ్రామంలో సీసీ (కాంక్రీట్) రోడ్ల నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి శంకుస్థాపన చేసి పనులను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గుండ్లపల్లి గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణంతో రాకపోకలు సులభమవుతాయని,ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు.అలాగే,ఈ రోడ్ల నిర్మాణం వల్ల గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడటమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయని అన్నారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని,గుండ్లపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత నర్సింలు,శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి, పులిమామిడి నవీన్ గుప్తా,లక్ష్మీకాంతం, దంతాన్ పల్లి సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు,గోమారం సర్పంచ్ హైమావతిఆంజనేయులు,దొంతిఉపసర్పంచ్శ్రీనివాస్,వినోద్,సత్యనారాయణ,దత్తు, ఈ సారపు రాజు గౌడ్,కమలయ్య గారి వెంకటేష్,మహేష్,వార్డు సభ్యులు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రైతు మహోత్సవం,ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి భారీగా తరలి వెళ్ళిన శివ్వంపేట రైతులు




**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 22:**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో నిర్వహిస్తున్న రైతు మహోత్సవం కార్యక్రమానికి,అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి శివ్వంపేట మండలానికి చెందిన రైతులు భారీగా తరలి వెళ్లారు.శివ్వంపేట మండల వ్యవసాయ అధికారి ఆహ్వానం మేరకు మండల కేంద్రం నుండి రైతు సోదరులు సమూహంగా బయలుదేరి కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధమయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నూతన వ్యవసాయ పద్ధతులు, ఆయిల్ పామ్ సాగు అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భం గా రైతులు బిస్కుందు అంజయ్య, బిజిలిపురం సత్తయ్య,కములయ్య గారి వెంకటేష్, వారాల గణేష్, కమలయ్య గారి రాములు, బాసంపల్లి ప్రభూ లింగం గౌడ్,మెతుకు మల్లేష్,దానబోయిన కృష్ణ,రాజిపేట చిన్న రాములు,ఈసారపు రాజు,లష్కరి ఆంజనేయులు,కోడలి నాగేష్,కర్రే భాస్కర్,పెద్దకోళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు,పోలీస్ సిబ్బంది కూడా రైతులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ కార్యక్రమాలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ, కొత్త పంటలపై అవగాహన పొందేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రైతుబంధు అంటే కేసీఆర్- సింగూరు నీరు విడుదల కృషి ఎమ్మెల్యే సునీతా రెడ్డికి కృతజ్ఞతలు

**- రైతులను అయోమయానికి గురిచేసిన కాంగ్రెస్**

**- మండల టిఆర్ఎస్ నాయకుల విమర్శ**



**కౌల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 22:**
నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కృషితో మంజీరా పరివాహక ప్రాంతంతో పాటు.ఘన్ పూర్ ఆయకట్టు కింద సాగు చేసిన మొత్తం లక్ష ఎకరాల పంటకు నీటి విడుదల జరుగుతుందని అందుకు రైతాంగం తరఫున బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న ట్లు కౌల్చారం మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌడ్ శంకర్ గుప్తా, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పుర్ర ప్రభాకర్ మాదిగ తెలిపారు.

మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కౌల్చారంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల విషయంలో రైతులు పంటలు సాగు చేయకు ముందే క్రాప్ హాలిడే ప్రకటించాల్సి ఉందన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా రైతులు పంటలు సాగు చేశాక సింగూర్ ప్రాజెక్టు మరమ్మత్తుల దృష్ట్యా నీటిని కిందికి వదిలిపెట్టి పనులు చేస్తామని ప్రకటించి రైతులను అయోమయానికి గురి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు... 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని రైతులను నానా గోస పడేవిధంగా చేస్తుందన్నారు. రైతు బంధు అంటే కేసీఆర్ కెసిఆర్ అంటే రైతుబంధు అని రైతులకు పెట్టుబడి సహాయం, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేసి వ్యవసాయాన్ని పండుగ చేసిన కెసిఆర్ కు ఎవరు సాటి రారు అన్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలతో పాటు ఎస్సీ, మైనార్టీలకు బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. పింఛన్లు 2వేల రూపాయల నుంచి నుంచి 4 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికీ పించను పెంచకపోగా కొత్త పింఛన్లు మంజూరు చేసిన పాపాన పోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వేమారెడ్డి, కరెంటు రాజా గౌడ్, సర్పంచులు వినోద్ నాయక్, స్వామి, మహేష్, రమణ, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు, మాజీ సర్పంచులు చిట్యాల యాదయ్య, ఆశన్న గారికిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి

**-నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు- ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుని**

**- బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు**

**- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 22:**

కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు. భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి



సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలుసకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లింగోజిగూడలో ఘనంగా రేణుక ఎల్లమ్మ జాతర

**- జాతర ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 22:**

శివ్వంపేట మండలం లింగోజిగూడ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.ఆదివారం చివరి రోజు సందర్భంగా గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంలో మునిగిపోయింది.ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో,గ్రామ పెద్దల సహకారంతో, గ్రామపంచాయతీ పాలకవర్గం పర్యవేక్షణలో జాతర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అమ్మవారికి సామూహిక బోనాల ఊరేగింపులు నిర్వహించగా,మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు.అదేవిధంగా అమ్మవారి కళ్యాణం, ప్రత్యేక పూజలు భక్తుల నడుమ విశేషంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ,శ్రీ రేణుకఎల్లమ్మతల్లికృపతోప్రజలందరూసుఖసంతోషాలతో,ఆరోగ్య ంగా ఉండాలని కోరుకున్నారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. సర్పంచ్



బాసంపల్లి అమృత అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ మెగావత్ రవి, అరవింద్ గౌడ్,దుర్గయ్య,నర్సింలు తో పాటు ఈ జాతర ఉత్సవాల్లో గ్రామస్తులు, యువకులు,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజలకు నష్టం చేస్తున్న మోడీ విదేశాంగ విధానం

**-యుద్ధ నివారణకు ప్రజలు ఒత్తిడి చేయాలి-చైతన్య వేదిక ఆవిర్భావ సదస్సులో టీపీటీఎఫ్ పూర్వ**

**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః**

ఉపాధ్యాయులు ప్రజల సమస్యలపై అధ్యయనం చేయాలనే లక్ష్యంతో చైతన్య వేదిక అనే సంస్థ ఏర్పాటైంది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కమిటీ తాత్కాలిక కన్వీనర్ గా సోమ విష్ణువర్ధన్ ఎంపికయ్యారు. అనంతరం చైతన్య వేదిక ఆధ్వర్యంలో అమెరికా, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో యుద్ధోన్మాదం-భారతదేశంపై ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహించారు.చైతన్య వేదిక కన్వీనర్ సోమ విష్ణువర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో టీపీటీఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశాల మధ్య యుద్ధాలు సంభవించిన ఆ యుద్ధం వల్ల ఆ దేశాలు మాత్రమే కాకుండా ఇతర దేశాలు కూడా ఆయుద్ధ ప్రభావానికి లోనవుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా,ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అనేక దేశాలతో పాటు భారత





దేశాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నదని అన్నారు.ఇప్పటికే మనదేశంలో వంటగ్యాస్, పెట్రోలు కొరత ఏర్పడిందని, ధరలు పెరిగాయన్నారు. యుద్ధం ఇలాగే కొనసాగితే భవిష్యత్తు లో వంటగ్యాస్ ,పెట్రోలు కొరత ఏర్పడి, ధరలు మరింతగా పెరగే ప్రమాదం పొంచి వుందన్నారు. అమెరికా,ఇరాన్ యుద్ధం విషయంలో భారత ప్రభుత్వం, ప్రధాని మోడీ అనుసరిస్తున్న వైఖరి దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉందన్నారు.

# కారుణ్య నియామకాల్లో కన్నీరు పెట్టిన చైతన్య

**ఆపద సమయంలో ఆదుకున్న ప్రభుత్వం**

**కన్నీటితో కృతజ్ఞతలు తెలిపిన చైతన్య**

**కొత్తగూడ మార్చి 23 ప్రజాజ్యోతి :**”నా పేరు చైతన్య. మా ఆయన పేరు



భానుప్రకాష్. ఆయన అనారోగ్య కారణాల వల్ల చనిపోవడం జరిగింది. మాకు ఈ కష్ట సమయంలో మంత్రి సీతక్క ఉద్యోగ నియామక పత్రం (కారుణ్య నియామకం) అందజేశారు.నిజంగా ఇది మా కుటుంబానికి మాకెంతో చేయూత. మా కుటుంబానికి మా పిల్లల భవిష్యత్ కు మాకున్న పరిస్థితులల్ల కారుణ్య నియామకం ద్వారా నాకు ఉద్యోగం ఇవ్వడం వలన ప్రభుత్వానికి మేము ఎంతో రుణపడి ఉంటాము. మేము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నాము. అంత త్వరగా ఉద్యోగం వస్తుందని మేము అస్సలు అనుకోలేదు.మంత్రి సీతక్క చొరవతో మాకు ఉద్యోగం రావడం నిజంగా మంత్రి సీతక్క కు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపు తున్నాము. మాకు అండగా నిలిచినందుకు మంత్రి సీతక్కకు ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అంటు కన్నింటి పర్వతమయ్యారు.

# చెరగని మధురా స్మృతులు

**-2010-2011 ఏడవ తరగతి విద్యార్థుల అపూర్వ కలయిక**

**- కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలి. నాటి హెచ్ ఎం కురియావుల కృష్ణయ్య.**

**నెల్లికుదురు, మార్చి 22,(ప్రజా జ్యోతి):** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి



చదువులమ్మ చెట్టు నీడలో.. ఓ సినిమా పాటలోని గీతాన్ని తలపించే విధంగాపూర్వ విద్యార్థులు నాటి గురువులు ఒకే చోట చేరి తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆదివారం మండలంలోని తారసింగ్ బావి తండా బంజారా బాప్టిస్ట్ ఉన్నత పాఠశాల నందు 2010- 2011 విద్యా సంవత్సర ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థు లు ఉపాధ్యా యులు వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురియావుల కృష్ణయ్య మాట్లాడుతూ,పాఠశాలలో చదివిన విద్యార్థులు తమ గురువులను స్నేహితులను మరిచిపోకుండా గుర్తుపెట్టు కుని ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు.విద్యార్థు లు వృత్తిరీత్యా ఎక్కడ ఉన్నా తమ స్నేహితులను గురువులను మరచిపో కుండా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. యాకయ్య,సిహెచ్ నరసయ్య, ఎస్ వెంకన్న, పి వెంకన్న,బిక్కు నాయక్, ఉపేందర్, కె ఉమారాణి, పిలిప్,బిచ్య నాయక్ విజయ,సుమన్,వెంకటేష్,తరుణ్,మురళి,సంతోష్,మౌనిక,శిరీష,సిపోరా ,లిఖిత,తదితర విద్యార్థులు పాల్గొని తమ అనుభవాలను జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకామని పూర్వ విద్యార్థులు వెల్లడించారు.

# మే 13న చిన్న గూడూరులో గంగమ్మ ఆలయ ప్రతిష్ఠ

**భక్తులు దాతలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరిన కమిట**

**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః**

చిన్న గూడూరు మండలంలో గంగమ్మ ఆలయ విగ్ర ప్రతిష్ట డేట్ ఫిక్స్



చేయడం జరిగింది మే 13 వ తారీకున ఈ కార్యక్రమం జరగనున్నది చిన్నగూడూర్ యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు గంగమ్మ గుడి చైర్మన్లు కొమ్ము లక్ష్మీ నర్స్ చిత్తారి వెంకన్న కుల పెద్ద మనుషులు బొల్లు వెంకన్న కొమ్ము కొమరయ్య చిత్తారి పాపయ్య గంగమ్మ గుడి అధ్యక్షులు కొమ్ము ఉపేందర్ బొల్లు నాగన్న ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్ క్యాషియర్ మురారి సురేష్ కొమ్ము శంకర్ చిత్తారి సందీప్ బొల్లు మహేష్ కొమ్ము రాకేష్ చిత్తారి వీరన్న మాజీ సర్పంచ్ కొమ్ము మల్లయ్య బొల్లు లింగన్న దోమల ఎలమంద చిత్తారి లింగయ్య చిత్తారి వెంకన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి పేరుపేరునా ధన్యవాదాలు